
ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.8 : కనిష్ఠం 23.5



కామారెడ్డి జిల్లా వార్తలు

ఆదివారం 29 సెప్టెంబరు 2024

మున్సిపల్‌లో మాస్ క్లీనింగ్ డ్రైవ్

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 28: కామారెడ్డి మున్సిపల్ పరిధిలో గల 30 వార్డులోని పబ్లిక్ టాయిలెట్‌లను, పరిసరాలను మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాస్‌క్లీనింగ్ డ్రైవ్‌లో భాగంగా టాయిలెట్‌ల శుభ్రత పరిసరాలను శుభ్రం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డు కౌన్సిలర్ అనూషప్రసన్న, పాత శివకృష్ణమూర్తి, చాట్ల రాజేశ్వర్, తాయబ్‌సుల్తానా, సలీం, వనిత, ఎస్ఐ పర్వేజ్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీల ఓట్లు 6,36,362

దోమకొండలో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు



- జిల్లాలో పంచాయతీల తుది ఓటరు జాబితా విడుదల
- పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ
- మహిళలవి 3,29,787 ఓట్లు
- పురుషులవి 3,06,560 ఓట్లు
- జీపీల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాను ప్రదర్శించిన అధికారులు
- జిల్లాలో మొత్తం 535 జీపీలు.. 4,686 వార్డులు
- ఇక మిగిలింది రిజర్వేషన్‌లే..

కామారెడ్డి(ఆంధ్రజ్యోతి), సెప్టెంబరు 28: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా జిల్లాలోని 535 గ్రామ పంచాయతీలకు సంబంధించి వార్డుల వారీగా రూపొందించిన తుది ఓటరు జాబితాను జిల్లా పంచాయతీశాఖ శనివారం విడుదల చేసింది. ఈ ఓటరు జాబితా వివరాలను ఆయా పంచాయతీ కార్యాలయాల్లో నోటీసు బోర్డులపై ప్రదర్శించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల ఓటరు జాబితా ఆధారంగా గ్రామ పంచాయతీల ఓటరు జాబితాను అధికారులు తయారు చేశారు. ఈనెల 13న డ్రాఫ్ట్ ఓటరు జాబితాను విడుదల చేశారు. 15 రోజుల పాటు డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. జిల్లా, మండల స్థాయిలో ఆయా రాజకీయ పార్టీలతో అధికారులు సమావేశాలు నిర్వహించి ఓటరు జాబితాపై అభ్యంతరాలను స్వీకరించారు. అనంతరం తుది ఓటరు జాబితాను రూపొందించి ప్రకటించారు. జిల్లాలోని అన్ని పంచాయతీల పరిధిలో 6,36,362 మంది ఓటర్లు ఉన్నట్లు గుర్తించారు.

6,36,362ల మంది ఓటర్లు

త్వరలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నందున తుది ఓటరు జాబితాను పంచాయతీ శాఖ విడుదల చేసింది. జిల్లాలోని 535 గ్రామ పంచాయతీల పరిధిలోని 4,686 వార్డుల్లో కలిపి మొత్తం 6,36,362 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులవి 3,06,560 ఓట్లు ఉండగా, మహిళలవి 3,29,787 ఓట్లు, 15 మంది ఇతరుల ఓట్లు ఉన్నాయి. బాన్సువాడ మండలంలో మొత్తం ఓట్లు 28,928 ఉండగా పురుషులవి 13,891, మహిళలవి 15,035, ఇతరులవి 2 ఓట్లు ఉన్నాయి. భిక్కనూరు మండలంలో మొత్తం ఓట్లు 38,236 ఉండగా పురుషులవి 18,311, మహిళలవి 19,926, ఇతరులవి 2 ఓట్లు ఉన్నాయి. బీబీపేట మండలంలో మొత్తం ఓట్లు 20,619 ఉండగా పురుషులవి 9,940, మహిళలవి 10,679 ఓట్లు ఉన్నాయి. బిచ్కుంద మండలంలో మొత్తం ఓట్లు 40,158 ఉండగా పురుషులవి 19,661, మహిళలవి 20,492, ఇతరులవి 5 ఓట్లు ఉన్నాయి. బీర్కూర్ మండలంలో మొత్తం ఓట్లు 19,832 ఉండగా పురుషులవి 9,360, మహిళలవి 10,472 ఓట్లు ఉన్నాయి. దోమకొండ మండలంలో మొత్తం ఓట్లు 23,928 ఉండగా పురుషులవి 11,278, మహిళలవి 12,650 ఓట్లు ఉన్నాయి. గాంధారి మండలంలో మొత్తం ఓట్లు 39,418 ఉండగా పురుషులవి 19,489, మహిళలవి 19,929 ఓట్లు ఉన్నాయి. జుక్కల్ మండలంలో మొత్తం ఓట్లు 35,995 ఉండగా పురుషులవి 17,945, మహిళలవి 18,050 ఓట్లు ఉన్నాయి. కామారెడ్డి మండలంలో మొత్తం ఓట్లు 18,288 ఉండగా పురుషులవి 8,651, మహిళలవి 9,637 ఓట్లు ఉన్నాయి. లింగంపేట మండలంలో మొత్తం ఓట్లు 37,203 ఉండగా పురుషులవి 17,939, మహిళలవి 19,263, ఇతరులవి 1 ఓట్లు ఉన్నాయి. మాచారెడ్డి మండలంలో మొత్తం ఓట్లు 35,088 ఉండగా పురుషులవి 16,655, మహిళలవి 18,432 ఇతరులవి 1 ఓట్లు ఉన్నాయి. మద్నూర్ మండలంలో మొత్తం ఓట్లు 45,969 ఉండగా పురుషులవి 22,917, మహిళలవి 23,052 ఓట్లు ఉన్నాయి. నాగిరెడ్డిపేట మండలంలో మొత్తం ఓట్లు 25,196 ఉండగా పురుషులవి 17,770, మహిళలవి 13,426 ఓట్లు ఉన్నాయి. నస్రుల్లాబాద్ మండలంలో మొత్తం ఓట్లు 20,827 ఉండగా పురుషులవి 9,752, మహిళలవి 11,075 ఓట్లు ఉన్నాయి. నిజాంసాగర్ మండలంలో మొత్తం ఓట్లు 27,872 ఉండగా పురుషులవి 13,160, మహిళలవి 14,711 ఇతరులవి 1 ఓట్లు ఉన్నాయి. పెద్దకొడప్‌గల్ మండలంలో మొత్తం ఓట్లు 16,163 ఉండగా పురుషులవి 8,048, మహిళలవి 8,114, ఇతరులవి 1 ఓట్లు ఉన్నాయి.

పిట్లం మండలంలో మొత్తం ఓట్లు 34,686 ఉండగా పురుషులవి 16,835, మహిళలవి 17,849, ఇతరులవి 2 ఓట్లు ఉన్నాయి. రాజంపేట మండలంలో మొత్తం ఓట్లు 22,006 ఉండగా పురుషులవి 10,569, మహిళలవి 11,437 ఓట్లు ఉన్నాయి. రామారెడ్డి మండలంలో మొత్తం ఓట్లు 27,595 ఉండగా పురుషులవి 13,090 మహిళలవి 14,505 ఓట్లు ఉన్నాయి. సదాశివనగర్ మండలంలో మొత్తం ఓట్లు 32,425 ఉండగా పురుషులవి 15,577, మహిళలవి 16,848 ఓట్లు ఉన్నాయి. తాడ్వాయి మండలంలో మొత్తం ఓట్లు 25,573 ఉండగా పురుషులవి 12,087, మహిళలవి 13,486 ఓట్లు ఉన్నాయి. ఎల్లారెడ్డి మండలంలో మొత్తం ఓట్లు 20,354 ఉండగా పురుషులవి 9,635, మహిళలవి 10,719 ఓట్లు ఉన్నాయి.

మహిళల ఓట్లే అధికం

గ్రామ పంచాయతీ ఓటరు జాబితాలోనూ మహిళల ఓట్లే అధికంగా ఉన్నాయి. శనివారం విడుదల చేసిన తుది ఓటరు జాబితా ప్రకారం చూస్తే మహిళా ఓటర్లే న్యాయనిర్ణేతలుగా నిల్వనున్నారు. జిల్లాలో 535 గ్రామ పంచాయతీలు ఉండగా 4,686 వార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం 6,36,362 ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళలవి 3,29,787 ఓటర్లు ఉండగా పురుషులవి 3,06,560 మంది ఓటర్లు ఉన్నారు. ఇతరులవి 15 ఓట్లు ఉన్నాయి. ఓటరు జాబితా ప్రకారం 535 గ్రామ పంచాయతీల్లో మహిళలకు ఎక్కువ రిజర్వేషన్‌లు వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి.

ఇక మిగిలింది రిజర్వేషన్‌లే..

గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. తాజాగా తుది ఓటరు జాబితాను ప్రకటించింది. ఇక రిజర్వేషన్లే మిగిలి ఉన్నాయి. అయితే ఈసారి పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్‌లు ఎలా ఉంటాయనే దానిపై సర్వత్రా చర్చ కొనసాగుతోంది. గత ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన పంచాయతీరాజ్ చట్టం ఎన్నికల స్థానాలకు రిజర్వేషన్‌లు పదేళ్ల పాటు వర్తిస్తాయని పేర్కొంది. తాజాగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కొత్త రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ఉంది. బీసీ గణన చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కులగణన అయిన తర్వాతే పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. జనభా ప్రాతిపాదికన రిజర్వేషన్‌లు కేటాయించే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. తుది ఓటరు జాబితా పూర్తయినందున పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్‌లు ఎలా ఉండబోతున్నాయనే దానిపైనే అంతటా చర్చ సాగుతోంది.



రాజీ మార్గమే.. ఇరుపక్షాల విజయానికి నాంది

జిల్లా ప్రధాన న్యాయాధికారి వరప్రసాద్



కామారెడ్డిలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 28 : రాజీ మార్గమే ఇరుపక్షాల విజయానికి నాంది అని జిల్లా ప్రధాన న్యాయాధికారి వరప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు భవనంలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులను పరిష్కరించుకుని స్నేహపూర్వక వాతావరణం కల్పించుకోవడానికి లోక్‌అదాలత్ చక్కటి అవకాశం అని అన్నారు. భూ తగాదాలు, కుటుంబ సమస్యలు, చెక్ బౌన్స్ కేసులు, చట్టంలో పరిష్కరించడానికి అవకాశం ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవుతాయని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకున్న కేసులను మళ్లీ ఉన్నత న్యాయస్థానాల్లో వాదించడానికి అవకాశం లేదని తెలిపారు. ఇటీవల సైబర్ క్రైమ్‌లు ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయని వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇరుపక్షాల సమ్మతి ఉంటే ప్రతిరోజూ లోక్‌అదాలత్ ద్వారా కేసులు పరిష్కారం చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. రాజీపడడం వల్ల సమాజంలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. పంతాలకు పోకుండా ప్రజలు కేసుల పరిష్కారానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎస్పీ సింధూశర్మ తెలిపారు. ఈ కార్యక్రమలో న్యాయమూర్తులు లాల్ సింగ్‌నాయక్, నాగరాణి, సుధాకర్, దీక్ష, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, పీపీలు కృష్ణవేణి, రాజగోపాల్‌గౌడ్, దామోదర్‌రెడ్డి, సభ్యులు సిద్ధిరాములు, వాసుదేవరెడ్డి, శంకర్‌రెడ్డి, మనోజ్‌రాథోడ్, నరేందర్‌రెడ్డి డీఎస్పీ నాగేశ్వర్‌రావు, సీఐ సంతోష్, రామన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో 1,497 కేసుల పరిష్కారం

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 1,497 కేసులు పరిష్కారమైనట్లు న్యాయాధికారి హారిక తెలిపారు. పరిష్కారమైన కేసులలో క్రిమినల్ 101, ఎక్సైజ్ 23, పిట్టి కేసులు 1337, ఐటీ యాక్ట్ 16, బ్యాంకులకు సంబంధించిన 20 కేసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పద్మ, పండరి, సాయి ప్రకాష్ దేశ్‌పాండే, సతీష్, నాగం సాయిబాబా, శ్రీనివాస్, హమీద్, సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బొజ్జ మహేష్, కోర్టు సిబ్బంది ప్రమోద్, రాజమోహన్ తదితరులు పాల్గొన్నారు.

రేబీస్ వ్యాధిపై.. అవగాహన కలిగి ఉండాలి!

కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 28: రేబీస్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ప్రపంచ రేబీస్ వ్యతిరేక దినం సందర్భంగా కలెక్టర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేబీస్ ప్రాణాంతక వ్యాధి, కుక్కకాటుకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కుక్కకరిచిన వెంటనే శుభ్రమైన నీటితో కడగాలని, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు, యువతకు, ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి రాజేశ్వర్, డీఆర్‌డీవో సురేందర్, సీపీవో రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రక్త దానం చేసి మరొకరి ప్రాణాన్ని కాపాడాలి

రక్తదానం చేసి మరొకరి ప్రాణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో డీఆర్‌డీపీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరంను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహించాలని, అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆరోగ్యవంతంగా ఉన్నవారు రక్తాన్ని దానం చేయవచ్చని, రక్తం దానం చేయడం ద్వారా మరొకరి ప్రాణం కాపాడగలిగిన వారమవుతామని తెలిపారు. డీఆర్‌డీపీ ఆధ్వర్యంలో 35 మంది నుంచి రక్తాన్ని సేకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీల్లో సీటు సాధించేలా బోధించాలి

భిక్కనూరు: విద్యార్థులు ట్రిపుల్ ఐటీల్లో సీటు సాధించే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. శనివారం మండలంలోని జంగంపల్లి గ్రామశివారులో కస్తూర్బాగాంధీ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజన, వసతి సౌకర్యాలు, విద్యాబోధన తదితర అంశాలకు సంబంధించిన వివరాలను ప్రత్యేక అధికారిణి హరిప్రియను అడిగి తెలుసుకున్నారు. వంటశాల, స్టోర్‌రూంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన విధంగా బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఏమైన సమస్యలు ఉంటే తెలియజేయాలని, ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్ పొందేవిధంగా మంచి ర్యాంకులు సంపాదించాలన్నారు.హాజరు రిజిష్టర్‌లో టీచర్లు, మిగితా స్టాఫ్, ఆరోగ్య సిబ్బంది, వంట సిబ్బంది ప్రతీరోజు సంతకాలు చేయాలని, స్పెషల్ ఆఫీసర్ రిజిష్టర్లను పరిశీలించాలని సూచించారు. క్యాంపస్ పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్ కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో రంగనాథ్‌రావు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, డీఈవో రాజు, జిల్లా పరిషత్ సీఈవో చందర్‌నాయక్, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గాప్రసాద్, డిప్యూటీ ఈఈ స్వామిదాస్, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి రాజేశ్వర్, తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, ఎంఈవో రాజ్‌గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు.. సమయపాలన పాటించాలి

• సబ్ కలెక్టర్ కిరణ్మయి



బీర్కూర్‌లో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి


బీర్కూర్, సెప్టెంబరు 28 : బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి శనివారం బీర్కూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలు ప్రారంభం కాక ముందే పాఠశాలకు చేరుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా అనే విషయాన్ని ఆమె ప్రత్యక్షంగా చూశారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. తరగతి గదులను, ఆవరణను పరిశీలించారు. విద్యార్థుల కోసం తాగునీటి వసతిని పరిశీలించగా అక్కడ అపరిశుభ్రంగా ఉంది. పాఠశాల ఆవరణలో ఒక మూలన చెత్తాచెదారం ఉండటంతో వెంటనే తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. గురుకుల పాటశాలలో విద్యార్థులు భోజనం చేసే చోట అపరిశుభ్రంగా ఉండటం, ఈగలు వాలుతుండటం ఆమె గమనించారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు పరిశీలించారు. దుర్వాసన రావడంతో సదరు పాఠశాల ప్రిన్సిపాల్‌పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండటంతో మండిపడ్డారు. తీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. వారం రోజుల్లోపు మరుగుదొడ్లు, మూత్రశాలలు, భోజనం చేసే స్థలాన్ని ఆవరణ పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. వారం తరువాత తహసీల్దార్ తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. గురుకుల పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులు, అధ్యాపకుల హాజరు పట్టికలను సైతం ఆమె తనిఖీ చేశారు. ఆమె వెంట తహసీల్దార్ లత, అంజు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

మద్నూర్: డోంగ్లి మండల కేంద్రానికి వెళుతుండగా ఎటువంటి అనుమతులు లేని మొరం ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేశారు. అనంతరం మద్నూర్ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా వీఆర్‌ఏ వారసులు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వీఆర్‌ఏ వారసులకు త్వరితగతిన నియామక ఉత్తర్వులు ఇప్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉల్లాజీ, రమేష్, హన్మాండ్లు, తానాజీ తదితరులు పాల్గొ న్నారు.

బిచ్కుంద: మండల కేంద్రంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బాన్సువాడ డివిజన్ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. కళాశాల ప్రాంగణం అంతా తిరిగి పరిసరాలను పరిశీలించారు. కళాశాలలోని తరగతులు, వసతులను అడిగి తెలుసుకున్నారు. కళాశాల న్యాక్ ఏ గ్రేడ్ సాధించి స్వయం ప్రతిపత్తి హోదాను పొందడం పట్ల సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశం, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి'

నాగిరెడ్డిపేట, సెప్టెంబరు 28: మండలంలోని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌గౌడ్ కోరారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం మండలంలోని ధర్మారెడ్డి, అచ్చాయిపల్లి, మాసానిపల్లి, రాఘవపల్లి, కన్నారెడ్డి, లింగంపల్లి, బంజారా తండా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతంచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు విజయంసాధించేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ఇప్పటి వరకు మండలంలో 29 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు విజయవంతంగా నిర్వహించడం పూర్తయిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ అధ్యక్షుడు ఆకిడి గంగారెడ్డి, క్రమశిక్షణ సంఘం సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాంచందర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దీవిటి కిష్టయ్య, మండల మైనారిటీ అధ్యక్షులు ఇమామ్, సంజీవులు, జీవరత్నం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మూడు గేట్ల ద్వారా మంజీరాలోకి వెళుతున్న నీరు

కొనసాగుతున్న నిజాంసాగర్ నీటి విడుదల

● 24,500 క్యూసెక్కుల నీరు మంజీరా నదిలోకి..

నిజాంసాగర్, సెప్టెంబరు 28: నిజాంసాగర్ ఎగువ ప్రాంతాల నుంచి భారీ వర్షపు నీరువచ్చి చేరుతుంది. నీటి పారుదల శాఖ అధికారులు ఈనెల 24వ తేదీ నుంచి వరద గేట్లు ఎత్తి 24,500 క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోనికి వదిలేస్తున్నారు. నెంబర్5లోని మూడుంటిని ఎత్తి దిగువకు వదిలేస్తున్నారు. క్రమేపాన శనివారం నాటికి కొనసాగుతూనే ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 1405 అడుగుల నీటిలోని ప్రాజెక్టులో ఉంచుతూ మంజీరా వచ్చే నీటిని దిగువ మంజీరా నదిలోకి వదిలుతున్నారు. ఏడాది సెప్టెంబరు నెల నుంచి నిజాంసాగర్ గేట్లను ఎత్తి మంజీరా నదిలోకి వదిలి వేయడం విశేషం.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

మద్నూర్, సెప్టెంబరు 28 : దసరా, బతుకమ పండుగను పురస్కరించుకుని 80 మంది విద్యార్థిని విద్యార్థులకు బిచ్కుంద బట్టల వ్యాపారి దుస్తులు పంపిణీ చేశారు. మద్నూర్ మండలంలోని లచ్చన్ జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకుంటున్న 80 మంది విద్యార్థిని విద్యార్థులకు బిచ్కుంద బట్టల వ్యాపారి ఉచితంగా బట్టలను పంపిణీ చేశారు.

భారతీయ కిసాన్ సంఘ్ మండల కార్యవర్గం

సదాశివనగర్, సెప్టెంబరు 28: భారతీయ కిసాన్‌సంఘ్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు భారతీయ కిసాన్‌సంఘ్ జిల్లా అధ్యక్షుడు లొంక వెంకట్‌రెడ్డి తెలిపారు. అధ్యక్షులుగా కొప్పుల నర్సారెడ్డి, ఉపాధ్యాక్షులుగా కేజీ రాజారెడ్డి, కార్యదర్శిగా చాకలిరాజులు,సహయకార్యదర్శిగా కుంట లక్ష్మారెడ్డిలను కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని నాగేశ్వర్, రాష్ట్రకార్యదర్శి అంబిర్ ఆనంద్‌రావు, కార్యవర్గసభ్యులు సాయిలు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

రామారెడ్డి: మండల పరిధిలో మూడు గ్రామాల భారతీయ కిసాన్‌సంఘ్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. రంగంపేట గ్రామ అధ్యక్షులుగా మల్లేష్, కార్యదర్శి విజయ్‌సింగ్, ఉపాధ్యక్షులు అనిఫ్ మహ్మద్, రాజాగౌడ్, కొమురయ్య, సలహదారులుగా గంగారాం, లింగం, యాదయ్య,పరశురాములు,పోశయ్య,మోషంపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా రాజయ్య, ఉపాధ్యాక్షులుగా సంజీవరెడ్డి, కార్యదర్శిగా మురళి, సలహాదారులుగా సంతోష్‌రెడ్డి, లక్ష్మణ్, గంగయ్య, సురేష్, లింగారెడ్డి, బాలరాజు, ఉప్పల్‌వాయి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రాములు, కార్యదర్శిగా సురేష్, ఉపాధ్యక్షులుగా రాజిరెడ్డి, సలహాదారులుగా రవి, నర్సయ్య, రాజయ్య, సురేష్, హన్మాండ్లును ఎన్నుకున్నారు.

పెద్ద కొడప్‌గల్ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ కార్యవర్గం..

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 28: పెద్ద కొడప్‌గల్ మండల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ కార్యవర్గాన్ని శనివారం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎర్ర లింగం, ప్రదాన కార్యదర్శిగా నాగనాథ్, కోశాధికారిగా క్రాంతి కుమార్, అసోషియేట్ అధ్యక్షులుగా గోపాల్, ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్, మహిళా కార్యదర్శిగా స్రవంతిలను ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో పెద్ద కొడప్‌గల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ స్థలాన్ని పరిశీలించిన సబ్‌కలెక్టర్



హెగ్డోలి సమీపంలో పెట్రోల్ బంక్ స్థలాన్ని పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

కోటగిరి,సెప్టెంబరు 28: పొతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామ సమీపంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి శనివారం బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియమ, నిబంధనాలకు అనుగుణంగా పెట్రోక్ బంక్ నిర్మిస్తున్నారా అనే విషయం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొతంగల్ మంజీర బ్రిడ్జి వద్ద చెక్‌పోస్టును పరిశీలించారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. చెక్‌పోస్టు వద్ద సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేలా చూడాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ మల్లయ్య, ఆర్ఐ సాయిలు తదితరులున్నారు.

'బోధన్‌లో హైడ్రాపై వదంతులు నమ్మొద్దు'



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

బోధన్‌రూరల్, సెప్టెంబరు 28: బోధన్ పట్టణంలో హైడ్రాపై వదంతులు నమ్మవద్దని బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆమె మాట్లాడారు. బోధన్‌లో హైడ్రాపై వస్తున్న పుకార్లను నమ్మవద్దన్నారు. పట్టణంలోని 38వార్డుల్లో ఎక్కడ ఎలాంటి సర్వేలు జరగలేదన్నారు. కౌన్సిలర్‌లు హైడ్రా విషయాన్ని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారని ఆమె పేర్కొన్నారు. బోధన్‌లో ఇప్పటివరకు హైడ్రాపై ఎలాంటి సర్వే జరగలేదని ప్రజలు భయభ్రాంతులకు గురికావద్దన్నారు. అనంతరం ఏజెండా అంశాలను కౌన్సిల్ తీర్మానంలో పెట్టింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, ఏఈ శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి...

బోధన్ ప్రజలు ఎగ్జిబిషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని బోధన్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంకు సంధ్యదాము అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషామొయినోద్దీన్, కౌన్సిలర్ శరత్ రెడ్డి, దాము, శ్రీకాంత్ గౌడ్, పిట్ల సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రమోద్, చిన్న, అల్తాఫ్, తదితరులున్నారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన మాక్లూర్ కాంగ్రెస్ నాయకులు

మాక్లూర్, సెప్టెంబరు 28: పీసీసీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి ప్రకాష్ ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పురుషోత్తం, నర్సయ్య, జయసింగ్ పాల్గొన్నారు.

నవీపేట : ఇటీవల నిజామాబాద్ మార్కెటింగ్ కమిటీ వైస్‌ఛైర్మన్‌గా నియామకమైన జే.రాంచందర్ హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిశారు. తనను ఏఎంసీ వైస్ ఛైర్మన్‌గా నియామకానికి కృషిచేసిన ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

భీమ్‌గల్ : పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగేంద్రబాబు ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌కు పుష్ప గుచం అందజేసి శాలువతో సన్మానించారు. కలిసిన వారిలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్, తదితరులు ఉన్నారు.

కార్మికులకు శానిటేషన్ వస్తువుల అందజేత

భీమ్‌గల్, సెప్టెంబరు 28: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఆధ్వర్యంలో శనివారం భీమ్‌గల్ పట్టణంలోని పారిశుధ్య కార్మికులకు రేడియం జాకెట్లు, రైన్‌కోట్స్, గ్లౌజులు, బూట్లను ఛైర్‌పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ కన్నెప్రేమలత మాట్లాడుతూ తప్పనిసరిగా రేడియం జాకెట్లు ధరించాలని, పనిచేసే ప్రదేశాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ రామకృష్ణ, వైస్‌ఛైర్మన్ గున్నాల బాలభరత్, కౌన్సిలర్ బారావత్ లింగయ్య, సీహెచ్.గంగాధర్, నాయకులు డాక్టర్ ముత్తెన్న, అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

పాఠశాలకు డెస్క్ బెంచీల వితరణ

భీమ్‌గల్‌రూరల్, సెప్టెంబరు 28: మండలంలోని బెజ్జోర గ్రామ ప్రాథమిక పాఠశాలకు రూ.లక్ష విలువ గల 20డెస్క్ బెంచీలను శనివారం చిట్టాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త దయానంద్‌రెడ్డి వితరణ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది దయానంద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నూతన ఎంఈవోలకు సన్మానం

ముప్కాల్, సెప్టెంబరు 28: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అన్ని మండలాలకు ఫుల్ అడిషనల్ ఇన్‌చార్జి మండల విద్యాధికారులను నియమించడంతో శనివారం ముప్కాల్, మెండోర మండలాలకు అడిషన్ ఇన్‌చార్జిగా నియమితులైన జక్కుల రవి, దేగాం శ్రీనివాస్‌లను నియమించడంతో వారిని ఘనంగా సన్మానించారు. ముప్కాల్ మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మండలాలకు ఇన్‌చార్జీ ఎంఈవోలను నియమించడంతో అన్ని ప్రభుత్వ పాఠశాలలు ప్రగతి పథంలో నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో ముప్కాల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం గంగారాం, పోచంపాడ్ కాంప్లెక్స్ హెచ్‌ఎం సుజా, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వినోద, లక్ష్మణ్, శ్రీనివాస్, బషీరోద్దిన్, ఇంద్రసేనరెడ్డి పాల్గొన్నారు.

చింతకుంటలో భగత్‌సింగ్ జయంతి

మోస్రా,సెప్టెంబరు 28: చింతకుంట, తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో భగత్ సింగ్ 118వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి గుడిపల్లి రంజిత్ రెడ్డి తనవంతు సహాయంగా పాఠశాలకు అవసరమైన మైక్‌సెట్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు టై, బెల్టులు వితరణ చేయడం జరిగింది. అలాగే విద్యార్థులకు గురువారం నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు వివిధ ఆటపాటల కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్క క్లాస్ రూమ్‌కి భగత్‌సింగ్ ప్రతిమ వితరణ చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

డిచ్‌పల్లి, సెప్టెంబరు 28: మండలంలోని కమలాపూర్ గ్రామంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్ బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల ద్వారా బాధిత కుటుంబంలో ప్రాణాలు దక్కించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ రాజేశ్వర్, పెద్దోళ్ళ శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, ఆశిరెడ్డి, గోపాల్, భూపతి, తదితరులు పాల్గొన్నారు.

'సహకార సంఘాల అభివృద్ధి రైతుల చేతుల్లోనే ఉంది'

డిచ్‌పల్లి, సెప్టెంబరు 28: రైతులు సహకార సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా సహకార సంఘాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తాయని డీసీఎంఎస్‌ఛైర్మన్, రాంపూర్ విండో ఛైర్మన్ తారాచంద్‌నాయక్ అన్నారు. శనివారం రాంపూర్ సహకార సంఘ సమావేశానికి అధ్యక్షతన వహించిన తారాచంద్‌నాయక్ మాట్లాడుతూ సంఘ సభ్యులు వాటదానాన్ని చెల్లించుకొని సభ్యత్వ నమోదు చేయించుకోవాలన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

బోధన్‌రూరల్,సెప్టెంబరు 28: గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని మాతాశిశు సంక్షేమ శాఖ అధికారి రసూల్ బీ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని అమ్దాపూర్ రైలువేదికలో పోషణ మాసంలో భాగంగా ప్రాజెక్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పౌష్టికాహారాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. గర్భిణీ స్త్రీలకు సీమంతాలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో జానకి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాంబాబు, మహిళ శక్తి కోఆర్డినేటర్ స్వప్న, అంగన్‌వాడీ టీచర్‌లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో కలెక్టర్ బస



హాస్టల్‌లో విద్యార్థులతో కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం పోచంపాడ్‌లోని ప్రభుత్వ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు శనివారం రాత్రి బస చేశారు. రాత్రి 7.30 గంటల ప్రాంతంలో రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ బోధన తీరును ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు.



క్లాస్‌రూమ్‌లో కలెక్టర్

'రేబీస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి'

రుద్రూరు, సెప్టెంబరు 28: రేబీస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి సంతోష్ పేర్కొన్నారు. శనివారం ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రుద్రూరు పశువైద్యశాలలో పెంపుడు శునకాలకు టీకాలను వేశారు. అదేవిధంగా రుద్రూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రేబీస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ రవి రోగులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : ఇండ్లలో పెంచుకుంటున్న పెంపుడు కుక్కలకు వాటి యజమానులు తప్పనిసరిగా రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని కమ్మర్‌పల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజేశ్వర్‌రావు అన్నారు. ప్రపంచ రేబీస్ వ్యాధి నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని ఆసుపత్రిలో పెంపుడు కుక్కలకు రేబీస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని చేపట్టారు.శనివారం కమ్మర్‌పల్లితో పాటు వివిధ గ్రామాలకు చెందిన 21 పెంపుడు కుక్కలకు రేబీస్‌వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ చిత్రసాయి, హెచ్.ఏ స్వప్న పాల్గొన్నారు.

మాక్లూర్ :మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం పెంపుడు శునకాలకు ఉచితంగా రేబీస్ వ్యాధి నివారణ టీకాలు అందజేసినట్టు మండల పశువైద్యాధికారిణి డాక్టర్ ఉమమసాహెర్, తెలిపారు. 24 పెంపుడు శునకాలకు టీకాలు వేసినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వినిత, కళ్యాణి, పాషా, మహేశ్వరి పాల్గొన్నారు.

భీమ్‌గల్ : ప్రపంచ రేబీస్ దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని పశువైద్యశాలలో ఏడీ భరత్, వెటర్నరీ అసిస్టెంట్ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం పెంపుడు జంతువులకు యంటి రేబీస్ టీకాలు వేశారు. 21పెంపుడు శునకాలకు వ్యాక్సిన్ వేశామని వైద్యులు తెలిపారు.

ముప్కాల్ : ప్రపంచ రాబీస్ డే దినోత్సవం సందర్భంగా శనివారం బాల్కొండ మండల కేంద్రంలో పశువైద్యశాలలో 20పెంపుడు శునకాలకు ఉచిత రాబీస్ టీకాలు వేసినట్టు పశువైద్యాధికారి గౌతమ్‌రాజ్ తెలిపారు. పెంపుడు శునకాలకు రాబీస్ టీకాలు వేయించాలని యజమానులకు సూచించారు.

ఎడపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రేబీస్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ సాహిస్త ఫిర్దోస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కుక్కకాటు వేయగానే అందుబాటులో ఉన్న ఆసుపత్రికి వెళ్లి టీకాలు తీసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యుడు వెంకటేష్, సూపర్‌వైజర్ రాజేశ్వర్, ఏఎన్ఎం గంగామణి తదితరులున్నారు.



మాక్లూర్‌లో టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

ఆర్మూర్‌రూరల్ : ఉచితంగా రెబీస్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. 42పెంపుడు కుక్కలకు రెబీస్ టీకాలు వేసినట్టు పశువైద్యాధికారి లక్కం ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శైలజ, రాజేశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, నాగర్జున, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

దళారుల మాటలు నమ్మొద్దు : ఆర్మూర్ ఎమ్మెల్యే

నందిపేట, సెప్టెంబరు 28: ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికలో పైరవీకారుల మాటలు నమ్మవద్దని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి కోరారు. శనివారం నందిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నందిపేట, డొంకేశ్వర్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు షాదిముబారక్, కళ్యాణలక్ష్మీ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు ఇప్పిస్తానని పైరవీకారులు లబ్ధిదారుల వెంట పడుతున్నారని, అంతేగాకుండా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇప్పిస్తామని పైరవీకారులు పైరవీలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చినట్టు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అవే అందుతాయని, అందు కోసం అధికారులు పక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత 11ఏళ్లలో పేదలు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారని, మరికొన్ని నెలల్లో 87 గ్రామాల్లో అర్హులైన ప్రతీఒక్కరికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు అందజేస్తానని హామీ ఇచ్చారు. అయిలాపూర్ హాస్టల్‌కు రూ.2కోట్ల 49లక్షలు మంజూర య్యాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నందిపేట, డొంకేశ్వర్ మండలాల పార్టీ అధ్యక్షులు బూసం సాయిరెడ్డి, సురేందర్, నాయకులు ఏలిగేటి రాజు, నర్సాగౌడ్, నాగ సురేష్, లక్కంపల్లి చిన్నయ్య, తహసీల్దార్ ఆనంద్‌కుమార్ ఉన్నారు.



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

గురుకులంలో ఉపాధ్యాయుల పెన్‌డౌన్

పెర్కిట్, సెప్టెంబరు 28: ఆర్మూర్ పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న చీమన్‌పల్లి గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో శనివారం ఉపాధ్యాయులు పెన్‌డౌన్, చాక్‌డౌన్ చేపట్టారు. ఈ సందర్భంగా గురుకుల విద్యా జేఏసీ పిలుపు మేరకు గురుకులాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరుతూ కళాశాల ఉపాధ్యాయులు గత 10రోజులుగా వివిధ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. పట్టణంలోని గురుకుల కళాశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రధాన సమస్యలు తెలిపే విధంగా ప్లకార్డులు ధరించి పెన్‌డౌన్, చాక్‌డౌన్‌లో పాల్గొన్నారు. ట్రైటా యూనియన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు సిరిసిల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గురుకులాలో ప్రధాన సమస్యలుగా ఉన్నటువంటి కళాశాలల ప్రస్తుత పని వేళల కాలపట్టికలో మార్పు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా గురుకుల విద్యార్థి మెస్‌చార్జీలు పెంచాలని, 010 పద్దు ద్వారా గురుకుల ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతనాలు ప్రతీనెల ఒకటో తేదీన చెల్లించాలని, పార్ట్‌టైం ఉపాధ్యాయులకు రూ.12వేల వేతనంతో కూడిన మినిమం టైం స్కేల్ అందించాలని, ఉపాధ్యాయులకు బోదనేతర, నైట్‌స్టేలా విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ ఎస్.ప్రవీన్, జునియన్ వైస్ ప్రిన్సిపాల్ డి.అశోక్, అధ్యాపక బృందం రమేష్, శ్రీకాంత్, ప్రవీన్, రవి, రఘు, సుకన్య, జమున, గోవర్ధన్, శ్రీనివాస్, పద్మ, వెంకటేష్, సురేష్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో నెమలి మృతి

డొంకేశ్వర్, సెప్టెంబరు28: అనుమానాస్పద స్థితిలో జాతీయ పక్షి నెమలి మృతి చెందిన సంఘటన మండలంలోని డొంకేశ్వర్ గ్రామశివారులో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు అటవీ అధికారుల కథనం ప్రకారం డొంకేశ్వర్ శివారులో సమీపంలో పంట పొలాల వద్ద ఓ నెమలి మృతిచెంది ఉండడాన్ని గ్రామస్థులు గుర్తించి అటవీ అధికారులకు సమాధాన మి చ్చారు. దీంతో బీట్ ఆఫీసర్ సుధాకర్ సంఘ టన స్థలానికి చేరుకొని నెమలి మృతదేహాన్ని పరిశీలించారు. పశువైద్యాధికారి రతన్ పంచనామా నిర్వహించారు. పంట పొలాల్లోని ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఉన్న విద్యుత్ తీగలు తగిలి మృతి చెందినట్టు పోస్టుమార్టం నిర్ధారణ అయి నట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు ధర్మోజీ, గ్రామస్థులు భూమేష్‌రెడ్డి, శ్యామ్, గోపాల్‌రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.



మృతిచెందిన నెమలిని పరిశీలిస్తున్న దృశ్యం

లోక్ అదాలత్‌లో పలు కేసులు పరిష్కారం

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబరు 28: పట్టణంలోని కోర్టు ఆవరణలో సీనియర్ న్యాయాధికారి సీం సుల్తాన అధ్యక్షతన పలు కేసులను పరిష్కరించారు. జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా రెండు సబ్‌కోర్టు సివిల్ కేసులు, 258 బ్యాంకు పీఎల్‌సీ కేసులు, రూ.లక్ష 42వేల546ల రికవరీ, మూడు ఎఎంసీ కేసులు, 130క్రిమినల్ కేసులు, 87ఏడీఎం కోర్టు క్రిమినల్ కేసులు, సెకండ్ క్లాస్ కోర్టులో 3700 కేసులను పరిష్కరించారని, అంతకు ముందు ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య సదస్సులో న్యాయాధికారి నసీం సుల్తాన మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులకు కేసుల పాలు కావోద్దని, పంతాలకు పోకుండా రాజీ మార్గాన్ని ఎంచుకోవాలని ఆమె అన్నారు. రాజీమార్గమే రాజమార్గమని, డబ్బును, సమయాన్ని సద్వినియోగం చేసుకొని కోర్టు చుట్టు తిరుగకుండా రాజామార్గాన్ని ఎంచుకోవాలని కక్షిదారులకు ఆమె సూచించారు. అలాగే లోక్‌అదాలత్‌లో విడిపోవడానికి ఉన్న ఒక జంటను ఏకం చేశారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్‌జడ్జి వేముల దీప్తి, అడిషనల్ పీపీ ఖాండేశ్ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య, ఉపాధ్యక్షుడు పోడేటి శంకర్, అరుణ్, న్యాయవాదులు శ్రీధర్, జగన్, జీజీ.రాం, జీవన్, గణేష్, శ్రీకార్, కిరణ్, పోలీస్‌సిబ్బంది, బ్యాంకు ఉన్నతాధికారులు, క్షక్షిదారులు పాల్గొన్నారు.

ఐదు వందల బోనస్ చెల్లించాలని తీర్మానం

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు : సహకార సంఘాల ద్వారా వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి కొనుగోలు చేయాలని వరి పండించే ప్రతీ రైతుకుంటంబానికి ఐదు వందల బోనస్ చెల్లించాలని కమ్మర్‌పల్లి విండో మహాజనసభలో రైతులు, ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. కమ్మర్‌పల్లి మండలంలోని కమ్మర్‌పల్లి సింగిల్‌విండో ఛైర్మన్‌రేగుంట దేవందర్ అధ్యక్షతన విండోమహాజన సభ జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంట రుణాలు తీసుకున్న ప్రతీ రైతుకు ప్రభుత్వం ఎన్నికల హామీల మేరకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని, సహకార సంఘాల ద్వారానే సోయాబీన్ పంటకు మద్దతు ధర వర్తింపజేస్తు వరి కొనుగోలు కేంద్రాలు తక్షణం ఏర్పాటు చేయాలని తీర్మానాలు చేశారు. సమావేశంలో వైస్ ఛైర్మన్ అనీల్ రెడ్డి, రెంజర్ల మహేందర్, డైరెక్టర్‌లు, స్థానిక రైతలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండంలోని కోనసమందర్ సహకార సంఘంలో శనివారం 10 వ విండోమహజన సభ ఛైర్మన్ సామబాపురెడ్డి అధ్యతన జరిగింది. స్థానిక కార్యదర్శి పై విచారణనిమిత్తం డిసీవోను కోరినా ఇప్పటికి చేపట్టకపోవడంతో శనివారం మరోమారు సభ్యులు తీర్మానాలు చేశారు. రుణాలు తీసుకున్న ప్రతి రైతులకు 2లక్షల రుణమాఫ చేయాలని తీర్మాణించారు. సమావేశంలో వైస్ ఛైర్మన్ ఆకుల రాజన్న, డైరెక్టర్‌లు బండినారాయణ, వెంకటి పాల్గొన్నారు.

గీత కార్మికులకు శిక్షణ

మోర్తాడ్, సెప్టెంబరు28: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం దర్మోరా గ్రామంలో ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సెప్టి మోపుల గురించి శిక్షణ ఇచ్చారు. తెలంగాణ గీత కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం ఐఐటీ శాస్త్రవేత్తల ద్వారా సెఫ్టీమోపుల కిట్టును తయారు చేయించారు. ఈ కాటమరాజు రక్షణ కావచాలుగా నామకరణం చేశారు. ఈ ఎత్తయిన తాటిచెట్లు ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా ఎక్కవచ్చని అధికారులు తెలిపారు. మోర్తాడ్, భీమ్‌గల్, ఆర్మూర్ ఎక్సైజ్ పరిధిలోని గీత కార్మికులకు శిక్షణ ఇచ్చారు. బీసీ సంక్షమ శాఖ అధికారులు నర్సయ్య, శ్రీనివాస్, జయలలిత, పుష్పలత, మోర్తాడ్ ఎస్సై మానస, కానిస్టేబుళ్లు, శిక్షకులు జశ్వంత్, తిరుపతిగౌడ్, అంజయ్య, కల్లుగీత కార్మికుల సంఘం రాష్ట్ర నాయకుడు పెద్ది వెంకట్రాములు సమక్షంలో తాటిచెట్టు ఎక్కే విధానం గురించి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సురేందర్‌గౌడ్, యాదగిరిగౌడ్, నర్సింలుగౌడ్, లక్ష్మగౌడ్ పాల్గొన్నారు.

'విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి'

బోధన్‌రూరల్, సెప్టెంబరు 28: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పట్టణ సీఐ వెంకట్ నారాయణ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు చెడు అటవాట్లకు బానిస కాకుండా ఉన్నత లక్ష్యాలతో చదివి తల్లిదండ్రులు, కళాశాలకు మంచిపేరు తెచ్చిపెట్టాలని ఆయన అన్నారు.

పంచాయతీ స్థలం కబ్జాపై ఎంపీవోకు ఫిర్యాదు

ఎడపల్లి,సెప్టెంబరు 28: మండల కేంద్రంలోని నయాబాదిలో గల సాయి కృపానగర్ కాలనీ వాసులు పంచాయతీకి అప్పగించిన స్థలాన్ని కబ్జా చేశారని, వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ శనివారం మండల పంచాయతీ అధికారి మన్మోహన్ శర్మకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయికృపానగర్ ఏర్పాటు చేసినప్పుడు 10శాతం స్థలాన్ని వెంచర్ యాజమాని పంచాయతీకి అప్పగించారని, అందులో కాలనీకి కావాల్సిన మౌలిక వసతులు నిర్మాణం చేపట్టడానికి ఉపయోగించుకోవాల్సి ఉండగా గ్రామానికి చెందిన రఫీ అనే వ్యక్తి స్థలం నాది అంటూ బోర్డును ఏర్పాటు చేశాడని స్థలాన్ని కబ్జా కాకుండా చూడాలని, కాలనీలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని వారు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నరేందర్ గౌడ్, మహబూబ్, దేవిదాస్, మోహన్, భాను, అరుణ్ గౌడ్, నారాయణ, వెంకట్, అన్వర్ తదితరులున్నారు.

అక్రమ కట్టడాల పరిశీలన

భీమ్‌గల్, సెప్టెంబరు28: భీమ్‌గల్ మున్సిపల్ కార్యాలయం వెనుకల పాత కూరగాయల మార్కెట్ వద్ద అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని మున్సిపల్ వైస్‌ఛైర్మన్ భరత్, కౌన్సిలర్ సీహెచ్.గంగాధర్ లతో కలిసి పరిశీలించారు. గతంలో కూరగాయల మార్కెట్ మున్సిపల్ కార్యాలయం వెనుకల గల గుట్టని అనుకొని నిర్వహించారు. అప్పుడు అక్కడ వేసుకున్న తాత్కాలిక రేకుల షెడ్డు స్థానంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. వీటిని పరిశీలించిన మున్సిపల్ పాలకవర్గం వాటిని తొలగించనున్నట్టు తెలిపారు. వీరి వెంట బీఆర్ఎస్ నాయకుడు కన్నె సురేందర్, ప్రమోద్, ముత్తెన్నలు తదితరులు ఉన్నారు.

రాజీమార్గమే రాజమార్గం



బోధన్ మెగా లోక్‌అదాలత్ దృశ్యం

బోధన్‌రూరల్,సెప్టెంబరు 28: రాజీమార్గమే రాజ మార్గమని బోధన్‌లో శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో బోధన్ కోర్టులో 5934 కేసులకు పరిష్కారం అయ్యాయని అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.రవికుమార్ అన్నారు. శనివారం బోధన్ కోర్టులో మెగా లోక్ అదాలత్ నిర్వహించగా 5934 కేసుల సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వానికి 6,94,470రూపాయలు జరిమాన రూపంలో ప్రభుత్వ ఖజానాలో జమ అయ్యాయన్నారు. కక్షిదారులకు ఒక కోటి 88వేల 488 రూపాయల కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. బ్యాంకులకు 46,81,400రూపాయల సమస్యల పరిష్కారం లభించిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గమని ప్రజలు కోర్టుల చుట్టు తిరిగి సమయం వృథా చేసుకోవద్దన్నారు. సమన్వయంతో రాజీ కుదుర్చుకుని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.పూజిత, అడిషనల్ మేజిస్ట్రేట్ సాయిశివ, ప్రత్యేక న్యాయమూర్తి శేషతల్ప సాయిలతో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబరు28: పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మున్సిపల్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, కమిషన్ రాజు ఆదేశాల మేరకు పలు పాఠశాలలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ మిషన్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టార్ గజానంద్; పర్యవరణ ఇంజనీర్ పూర్ణమౌళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబరు28: పట్టణంలోని పలు షాప్‌లలో శనివారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు లోక భూపతిరెడ్డి పలు షాప్‌ల యాజమానులతో సభ్యత్వ నమోదును చేయించారు. అలాగే ఆన్‌లైన్ ద్వారా మొబైల్‌లో సభ్యత్వ నమోదును చేయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, బాశెట్టి రాజ్‌కుమార్, ఉదయ్‌గౌడ్, మిర్యాల్‌కర్ కిరణ్, ధక్షణమూర్తి పాల్గొన్నారు.

పొతంగల్‌లో ఇసుక వేలం

కోటగిరి,సెప్టెంబరు 28: పొతంగల్ తహసీల్దార్ కార్యాలయంలో శనివారం సీజ్ చేసిన ఇసుకకు వేలంపాట నిర్వహించారు. వేలంలో 60 ట్రాక్టర్ల ఇసుక డంప్‌కు వేలం నిర్వహించగా పొతంగల్ గ్రామానికి చెందిన వినోద్ 66వేల రూపాయలకు దక్కించుకున్నారు. వేలంలో దక్కించుకున్న ఇసుకకు రవాణా చేసేందుకు అనుమతులు ఇస్తామని తహసీల్దార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

ఎడపల్లి,సెప్టెంబరు 28: ఎడపల్లి మండల కేంద్రంలోని బోధన్, నిజామాబాద్ ప్రధాన రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు ఎదురుగా బోధన్,నిజామాబాద్ ప్రధాన రహదారిపై వేగంగా వస్తున్న ఆటో ముందు ఉన్న కారును ఢీకొనడంతో ఆటో పల్టీ అవ్వగా ఆటోలో ఉన్న ప్రయాణికులు గాయాలపాలయ్యారు. స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు.

'బీఎస్ఎన్ఎల్ టవర్‌ను ఏర్పాటు చేయాలి'

నవీపేట,సెప్టెంబరు 28: మండలంలోని నందిగామలో బీఎస్ఎన్ఎల్ టవర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం పలువురు గ్రామస్థులు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు నిజామాబాద్‌లో ఎంపీ అరవింద్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, భూంరావు, ప్రభాకర్ రావు, మహేష్ తదితరులున్నారు.

నవీపేట ఎంఈవోగా అశోక్ బాధ్యతల స్వీకరణ

నవీపేట,సెప్టెంబరు 28: మండల విద్యాశాఖ అధికారిగా అశోక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇన్‌చార్జి ఎంఈవోగా పని చేసిన గణేష్ రావు ఈ నెలాఖరులో ఉద్యోగ విరమణ చేయనున్నారు. జడ్పీహెచ్ఎస్ జన్నేపల్లి హెచ్ఎంగా పని చేస్తున్న అశోక్ ఇటీవల నూతన ఎంఈవోగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా గణేష్ రావు నూతన ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన అశోక్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నూతన ఎంఈవోను పలువురు ఉపాధ్యాయులు కలిసి అభినందించారు.

ఓటరు లిస్టును పరిశీలించిన ఎంపీడీవో

ఏర్గట్ల, సెప్టెంబరు 28: మండలంలోని బట్టాపూర్ గ్రామంలోని జీపీ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో వెంకటేశ్వర్లు గ్రామానికి సంబంధించిన ఓటరు లిస్టును పరిశీలించి, వార్డుల వారిగా సరిగ్గా ఉన్నాయో లేదో కార్యదర్శి ఆకుల రవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్గట్ల హైస్కూల్‌లో ఎల్ఈడీ ట్యూబ్‌లైట్ వర్క్‌షాప్

ఏర్గట్ల, సెప్టెంబరు 28: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎల్ఈడీ ట్యూబ్ లైట్ వర్క్ షాప్ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణచారి తెలిపారు. అందులో భాగంగా పాఠశాలకు అవసరమైన 50 ఎల్ఈడీ ట్యూబ్ లైట్స్ తయారీకి మెటీరియల్ తెప్పించి ఫిజికల్ సైన్స్ టీచర్ పర్యవేక్షణలో విద్యార్థులతో తయారు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పవన్, రాజేందర్, మునీరోద్దీన్, ప్రవీణ్ శకర్మ, సబిత, విద్యార్థులు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో స్వచ్ఛ భారత్

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబరు28: పట్టణంలోని కోర్టు ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను కత్తిరించి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్‌జడ్జి నసీంసుల్తాన, జూనియర్ సివిల్‌జడ్జి వేముల దీప్తి, ఎస్‌హెచ్‌వో రవికుమార్, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, పోలీస్‌సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

'పౌష్టికాహారం అందించాలి'

ఆర్మూర్‌రూరల్, సెప్టెంబరు28: చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని డాక్టర్ మానస సూచించారు. శనివారం పెర్కిట్‌లోని మహిళ భవన్‌లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సీమంతలు, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రసాన, ఏడాది లోపు పిల్లలకు బేబీషో నిర్వహించారు. అనంతరం డాక్టర్ మానస మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల ద్వారా తమకు అందజేసే పౌష్టికాహారం తీసుకోవాలని, ఆకుకూరలు, రోజుకో గుడ్డు, పాలు తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుడతారని అన్నారు. బాలింతలు కూడా మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడి కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారం, బాలమృతం తీసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారన్నారు.

అంగన్‌వాడీలో పోషణమాసం కార్యక్రమం

మోర్తాడ్, సెప్టెంబరు28: మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రంలో శనివారం పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ మంజుల మాట్లాడుతూ గర్భిణీలు, మహిళలు, పిల్లలకు పోషకలతో కూడిన పౌష్టికహారాన్ని పిల్లలకు ఇవ్వాలని అన్నారు. శక్తి కేంద్రం సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పుష్పలత, కోఆర్డినేటర్ పెద్దన్న, అంగన్‌వాడి టీచర్‌లు, తదితరులు పాల్గొన్నారు.


టీటీడీలో ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం

బీర్కూర్, సెప్టెంబరు 28: బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో కొలువుదీరిన కలిగయు ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకున్నారు. శ్రీవారికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ సన్నిధిలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే పనుల గురించి కమిటీ సభ్యులతో ఆయన చర్చించారు. రైతునగర్ గ్రామానికి చెందిన రాజనాల శ్రీనివాస్, వెంకటేశ్వరి దంపతులు అన్నదాన నిర్వహణ కోసం 15 వేల రూపాయలు విరాళంగా అందజేశారు.

జగద్గురును దర్శించుకున్న భక్తులు


జగద్గురుకు స్వాగతం పలుకుతున్న భక్తులు

మద్నూర్, సెప్టెంబరు 28: జుక్కల్ మండలం బంగారుపల్లి, దోస్పల్లి నరేంద్ర చార్య మహారాజ్ ఉప పీఠంలో భక్తులు సందడి నెలకొంది. గత రెండు రోజులుగా మహారాష్ట్రలోని నానిజ్ దామ్ నుంచి వచ్చిన జగద్గురును భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు జగద్గురు మార్గదర్శనం చేస్తూ ధర్మ రక్షణ కోసం ప్రతిఒక్కరూ ముందుకు రావాలని గుర్తు చేశారు. మానవుని జీవితంలో ధర్మం అతి ముఖ్యమైందని ధర్మాన్ని రక్షించనిప్పుడే ఆ ధర్మం నిన్ను రక్షిస్తుందని హితవు పలికారు. భక్తుల కోసం సేవా సమితి వారు తగిన పూర్తి ఏర్పాట్లు, మహా ప్రసాదం కూడా ఏర్పాటు చేశారు. మహారాష్ట్ర, కర్ణాటక తెలంగాణ జిల్లాల నుంచి వచ్చిన భక్తులతో సహా చాలా మంది ప్రముఖులు పాల్గొన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏక్నత్ షిండే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ పాటిల్, ఖత్‌గావ్‌కర్, భారతీయ జనతా పార్టీ నాందేడ్ జిల్లా నాయకులు శ్రీ వెంకట్‌రావు పాటిల్, గోజేగావ్‌కర్, శివరాజ్ పాటిల్, ఓటల్‌కార్, మాధవరావు, గిర్‌గావ్‌కర్, మహారాష్ట్ర ప్రభుత్వం ముఖ్య నాయకులు కూడా స్వామిజీ దర్శనం చేసుకున్నారు.

బీర్కూర్‌లో ఆక్యుప్రెషర్ చికిత్స శిబిరం

బీర్కూర్, సెప్టెంబరు 28 : బీర్కూర్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో శనివారం ఆక్యుప్రెషర్, మాగ్నెటిక్, వైబ్రేషన్ చికిత్స శిబిరం ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం వారం రోజుల పాటు కొనసాగుతుం దని లయన్స్ అధ్యక్షుడు గాలు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. చికిత్స చేయించుకునేందుకు వందలాది మంది రోగులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, రైతు సమన్వయ అధ్యక్షుడు అవారి గంగారాం, లయన్స్ జోన్ చైర్మన్ శ్రీనివాస్, సభ్యులు విఠల్, సంతోష్, రషీద్, వీరయ్య, భూషణ్, గంగారాం, శశికాంత్, రఘు, మన్నన్ తదితరులు పాల్గొన్నారు.

విండో నిధులు వాడుకోవడంపై రైతుల ఆగ్రహం

బీర్కూర్, సెప్టెంబరు 28: మండలంలోని భైరాపూర్ సహకార సంఘం ఆవరణలో అధ్య క్షుడు శ్యామ్‌కుమార్ అధ్యక్షతన శనివారం మహాజనసభ నిర్వహించారు. విండో సీఈవో భూమయ్య సంఘానికి సంబంధించిన లావాదేవీలను సభకు చదివి వినిపించారు. కొన్ని లావాదేవీలకు సంబంధించిన సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తూ సీఈవోను ప్రశ్నించారు. దీంతో సీఈవో వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. సహకార సంఘానికి సంబంధించిన 6.23 లక్షల నిధులను పాలకవర్గ సభ్యులు వాడుకున్నారని సీఈవో తెలిపారు. మార్చి నెలలో ఆడిట్‌లో డబ్బులు కట్టేస్తామని చెప్పి ఇంత వరకు కట్టలేదన్నారు. ఈ విషయంపై సభ్యులు పాలకవర్గం సీఈవోలపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సంఘం నిధులు సొంత అవసరాలకు ఎలా వాడుకుంటారని నిలదీశారు. నిధులను వెంటనే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు, సంఘ సభ్యులు, సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దోమకొండ మండల సమాఖ్య సమావేశం

దోమకొండ,సెప్టెంబరు 28: దోమకొండ మండల సమాఖ్య 17వ వార్షిక సభ మండల సమాఖ్య కార్యాలయంలో గౌరిలక్ష్మీ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికను చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన డిప్యూటీ డీఆర్‌డీఓ మురళికృష్ణ మాట్లాడుతూ మహిళ శక్తి కార్యక్రమాలు 100శాతం అమలుపరుచాలని, ఆర్థికంగా అభివృద్ధిచెందాలని సూచించారు. అలాగే స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొని ప్లాస్టిక్ రహిత మండలంగా మార్చాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఎం రాజు,సీసీ రామకృష్ణ, అకౌంటెంట్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

గడికోటలో వైద్య శిబిరం

దోమకొండ, సెప్టెంబరు 28: మండల కేంద్రంలో గడికోట దుబ్బబంగ్లాలో కామారెడ్డి శ్రీరామ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.గైనకాలజీస్ట్ రవళి, ఆర్థోపెడిక్స్ రాకేష్ మాట్లాడుతూ ప్రజలందరికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలందరికీ ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని వారికి కావాల్సిన కీళ్ల నొప్పులు గాని, మోకాళ్ల నొప్పులుగాని,కాళ్లు చేతులు విరిగిన వారికి టెస్టులు చేసి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి

- ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు


కేజీబీవీలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

పిట్లం, ఆగస్టు 28: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని, తల్లితండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని జహీరాబాద్ ఎంపీ సురేష్‌శెట్కార్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సూచించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ తరగతి గదుల నిర్మాణానికి వారు భూమిపూజ చేశారు. వారికి పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పూలతో స్వాగతం పలికారు. అనంతరం సమావేశంలో ఎంపీ సురేష్ శెట్కార్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలలో చేరాలన్నారు. విద్య కోసం ప్రభుత్వం ప్రత్యేకం నిధులు కేటాయిం చడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే సురేష్ షెట్కార్ మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి ప్రభుత్వం 230 లక్షల రుపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ నిధులతో ఇంటర్ విద్యార్థినులకు ప్రత్యేకంగా తర గతి గదులు నిర్మాణం చేపట్టడం జరు గుతుందన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చక్కని విద్య అందించే లక్షం పెట్టుకుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హన్మాండ్లు, అడ్వకేట్ రాంరెడ్డి, మొహన్‌రెడ్డి, మురళీధర్ గౌడ్, శివ, కృష్ణారెడ్డి, ఇమ్మురోజ్, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, ఆయా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు


భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 28: భగత్‌సింగ్ జయంతి సందర్భంగా శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి వద్ద గల ఆయన విగ్రహానికి విశ్వహిందూపరిషత్, బజరంగ్‌దల్, బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్రోద్యమంలో ఆయన చేసిన పోరాటాన్ని, అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణాజీరావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవి, కాసర్ల స్వామి, నరేష్, భాను,రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్: విప్లవ వీరుడు భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలను బీర్కూర్ మండలంలోని పలు ప్రాంతాల్లో ఉత్తేజభరితంగా జరిగాయి. శనివారం బీర్కూర్, బరంగేడ్గి గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీర్కూర్‌లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే బరంగేడ్గిలో యువకులు భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

అర్హులైన రైతులందరికీ రుణాలు

- డీసీసీబీ డైరెక్టర్ సాయికుమార్


సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ జిల్లా డైరెక్టర్ సాయికుమార్

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 28: అర్హులైన ప్రతీ రైతుకు ఎన్నడూ లేనివిధంగా రైతులకు పంట రుణాలను అందించడం జరిగిందని గత పాలనకంటే ఇప్పుడు అత్యధికంగా రుణాలను అందించిన ఘనత గాంధారి సొసైటీకే దక్కుతుందని డీసీసీబీ జిల్లా డైరెక్టర్ సాయికుమార్ అన్నారు. శనివారం గాంధారి సొసైటీ మహసభ సాయికుమార్ అధ్యక్షతన సహకార మహాజనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు తీసుకున్న అప్పులు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. త్వరలోనే సంఘ పరిధిలో ఉన్న నేరల్, పేట్‌సంగెం గ్రామాలలో గోదాం నిర్మాణ పనులు ప్రారంభం చేస్తామని సూచించారు.సొసైటిపరిధిలోని రైతులందరికి రుణమాఫీ అవుతుందని అన్నారు. రెండు లక్షల వరకు ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికేరుణమాఫీ అయిన రైతులతో పాటు నూతన రైతులకు కూడా పట్టాపాస్‌పుస్తకం ఉన్న రైతులందరికి రుణాలు ఇచ్చామని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా గత ఐదు సంవత్సరాల నుండి ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. రైతుల అవసరాల కోసమే నూతన గోదాంల ఏర్పాటుచేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే నూతన సింగిల్‌విండో భవన నిర్మాణం నిర్మించుకుందామని రాబోయే రోజులలో సొసైటి అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. రైతుల కోసమే మద్దతు ధర వస్తదని కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా డైరెక్టర్ సాయికుమార్, ఏఎంసీ చైర్మన్ పరమేష్, వైస్ చైర్మన్ ఉదల్‌సింగ్, మాజీ సర్పంచ్ సంజీవ్,కార్యదర్శి సాయిలు, డైరెక్టర్‌లు సాయిలు, అశోక్‌రెడ్డి, శివాజీరావు, జనార్ధన్ పాల్గొన్నారు.

'షరతులు లేకుండా వర్తింపజేయాలి'

తాడ్వాయి: ఎన్నికల ముందు ఇచ్చిన హా మీ మేరకు రైతులందరికి షరతులు లేకుండా రుణమాఫీ పథకాన్ని వర్తింపజేయాలని తాడ్వాయి సింగిల్‌విండో సభ్యులు తీర్మానించారు. శనివారం సింగిల్‌విండో చైర్మన్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి అధ్యక్షతన పాలకవర్గసభ్యులు సమావేశం అయ్యారు. రుణమాఫీ, రైతుబంధు అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలని ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సంఘ సభ్యులు తీర్మానించారు.కృష్ణాజీవాడి, నందివాడ, చందాపూర్,ఎండ్రియాల్ గ్రామాలలో గోదాములు నిర్మించాలని తీర్మానించారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ రుణమాఫీకి రైతులు అడిగిన అన్నింటికి తీర్మానం చేయడం జరిగిందని సభ్యుల సహకారంతో మా పాలకవర్గంలో అన్ని గ్రామాల్లో యూరియా సెంటర్లను ప్రారంభించామని, అన్ని గ్రామాల్లో కొనుగోలు సెంట ర్లు ప్రారంభించడం జరిగిందని ఇలాగే ఇక ముందు కూడా కొనుగోలు సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని రైతులకు తెలిపారు. సొసైటిలో మొత్తం 1389 సభ్యులు ఉన్నారు కాని ఇప్పటివరకు 432 సభ్యులకు మాత్రమే రుణమాఫీ వచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు ధర్మారెడ్డి, డైరెక్టర్‌లు శ్యాంరావు, చంద్రకళ, మైపాల్‌రెడ్డి, సాయవ్వ, నర్సింలు, బాపూరావు, రామచంద్రరెడ్డి,సంజీవరెడ్డి, రాజిరెడ్డి, మోహన్‌రెడ్డి, గణేష్ సిబ్బంది నర్సయ్య, నితీష్, బాలకిషన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


మహాజన సభను నిర్వహిస్తున్న దృశ్యం

'ఏకకాలంలో రుణమాఫీ చేయాలి'

రాజంపేట: మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో మహాజన సభను శనివారం నిర్వహించినట్లు చైర్మన్ నల్లవెల్లి అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరునెలలకు ఒకసారి రైతులతో నిర్వహించే మహాజనసభలో కార్యాలయంలో జరిగిన లెక్కలను రైతులకు వివరించి రైతుల అభిప్రాయాలు తెలుసుకున్నట్లు వివరించారు. రైతులు మాట్లాడుతూ 50శాతం కూడా రుణమాఫీ కాలేదని రుణమాఫీ కాని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసి ప్రభుత్వం ద్వారా అందే ప్రతీ ఆదాయం రైతులకు అందించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు బాలయ్య, శ్రీరాం, సురేష్, భాగయ్య, కాసం శ్రీరామ్, సాయిబాబా, శ్రీను, సిద్ధిరాములు, కార్యదర్శి వెంకటేశ్వరశర్మ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక


రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులు

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 28: మండలంలోని వడ్లం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల పిడి దర్మేందర్ తెలిపారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు చెందిన పాఠశాల స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు మంచిప్పలో నిర్వహించగా ఈ పోటీలలో వడ్లం పాఠశాలకు చెందిన సుజిత అండర్-17 విభాగం 40 కిలోల విభాగంలో ప్రథమ స్థానం, ఇదే విభాగంలో 92 కేజీల పోటీలో శివకుమార్ ప్రథవ స్థానం, అండర్ 14 విభాగంలో 36 కేజీల పోటీలలో కృష్ణ రెండో స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు పీడీ ధర్మేందర్ తెలిపారు. పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు.

ఎల్లారెడ్డిలో టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 28 : అల్ప్రాజోలం నిల్వ ఉందని పక్క సమాచారంతో శనివారం నిజామాబాద్ టాస్క్ ఫోర్సు అధికారులు పోలీసులు ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని ఓ వ్యక్తి ఇంట్లో సోదాలు చేసి అల్ప్రోజోలం స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నామని పోలీసులు తెలిపారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నామని తెలిపారు.

పేద కుటుంబానికి ఆర్థికసాయం

మాచారెడ్డి, సెప్టెంబరు 28: పాల్వంచ మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విజయ్ ఇటీవల చనిపోయాడు. అతని కుటుంబం అత్యంత పేద కుటుంబం కావడంతో ఆ కుటుంబానికి పాఠశాల ఉపాధ్యాయులు రూ.20 వేలు, గ్రామస్తులు రూ. 10వేలు విజయ్ సోదరి అమూల్య పేరుపై ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు.

పంచాయతీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు


పంచాయతీ కార్మికులు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దకొడప్‌గల్, సెప్టెంబరు 28: జుక్కల్ మండలంలోని అయా గ్రామాల పరిధిలో గల పంచాయతీ కార్మికులకు శనివారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరం ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలలో భాగంగా షుగర్, బీపీ, రక్త పరీక్షలు, గుండె జబ్బుల నిర్ధారణ లాంటి పరీక్షలు చేయించడం జరిగిం దని తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కార్మికులకు ఈ పరీక్షలు చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రోహిత్ కుమార్, విఠల్, ఎంపీవో రాము, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో పైప్‌లైన్‌కు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


ప్రధాన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేస్తున్న అధికారులు

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 28 : మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ లీకేజీల వల్ల మిషన్ భగీరథ నీరు కలుషితం అనే కథనానికి శుక్రవారం ప్రచురించడంతో శనివారం మిషన్ భగీరథ అధికారులు స్పందించి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టారు. లీకేజీలు మరమ్మతులతో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా అవుతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


ప్రమాదంలో మృతి చెందిన సాయిలు

పెద్దకొడప్‌గల్, సెప్టెంబరు 28: జుక్కల్ మండలంలోని నాగల్‌గాం- పడంపల్లి గ్రామ సరిహద్దు శివారులో ఎదురెదురుగా రెండు మోటారు సైకిళ్లు ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. జుక్కల్ ఎస్సై భువనేశ్వర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దఏడ్గి గ్రామానికి చెందిన కుమ్మరి సాయిలు తన చెల్లెలు కూతురుకు ఆరోగ్యం బాగా లేదని ఆసుపత్రిలో చూపించడానికి మోటార్ సెకిల్‌పై నాగల్‌గాం గ్రామానికి వెళ్తుండగా, పడంపల్లి-నాగల్‌గాం శివారులో ఎదురుగా వస్తున్న మరో మోటార్ సైకిల్‌ను నడుపుతున్న వ్యక్తి సాయిలు మోటార్ సైకిల్‌ను బలంగా ఢీ కొట్టడంతో సాయిలు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. ఈ ప్రమాదంలో ఎదురుగా మోటార్ సైకిల్‌పై ఉన్న వ్యక్తికి కూడా తీవ్ర గాయాలు కావడంతో అతన్ని స్థానికులు చికిత్స నిమిత్తం దెగ్లూర్ ఆసుపత్రికి తరలించారు. మృతునికి ఇద్దరు సంతానం. మృతుని భార్య లక్ష్మీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కుక్కలకు రేబీస్ వ్యాధి నివారణ టీకాలు


కుక్కలకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

తాడ్వాయి, సెప్టెంబరు 28: మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రంలో ప్రపంచ రేబీస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు రేబీస్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి రమేష్ మాట్లాడుతూ రేబీస్ వ్యాధి ప్రాణాతకమని చికిత్సలేదని అన్నారు. పెంపుడు జంతువులకు రేబీస్ టీకా తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పిల్లలను, వృద్ధులను వీధి కుక్కల నుంచి దూరంగా ఉంచాలని తెలిపారు. ఒకవేళ కుక్క కరిచినచో లైఫ్‌బాయ్ సబ్బు, శుభ్రమైన నీటితో పలుమార్లు కడిగి వైద్యున్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు పోచయ్య, ప్రేమ్‌సింగ్, కొండల్‌రెడ్డి, గంగారాం, బాలచందర్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్: ఉమ్మడి మద్నూర్ మండలంలో పశు వైద్య సిబ్బంది పెంపుడు జంతువులకు టీకాలు వేశారు. మండలకేంద్రంలోని పశు వైద్యశాలలో శనివారం శునకాలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యులు మాట్లాడుతూ కాలక్షేపం సరదాగా పెంచుకునే జంతువుల నుంచి సోకే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జంతువుల నుంచి మనుషులకు సోకే వ్యాధులను జునోసిస్ వ్యాధిగా పేర్కొంటారని ఆ వ్యాధులు సంక్రమించకుండా జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని సూచించారు.

నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 28: ఉపాధ్యాయులు బదిలీకి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 25 ను రద్దు చేయాలని కోరుతూ పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో ఉపాధ్యాయులు విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతు ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు సర్దుబాటు కోసం ప్రభుత్వం జీవో నెంబర్‌ను 25 ను తీసుకువచ్చిందని దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి, లక్ష్యా, కిషోర్‌సింగ్, పాల్గొన్నారు.

తుది ఓటరు జాబితా ప్రచురణ

దోమకొండ, సెప్టెంబరు 28: గ్రామ పంచాయతీ తుది ఓట రు జాబితాను శనివారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎం పీడీవో ప్రవీణ్‌కుమార్ ప్రచురించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ జీపీ ఎన్నికల దృష్ట్యా మండలంలోని 9 గ్రామ పంచాయతీల తుది ఓటర్ జాబితాను అన్ని గ్రామ పంచాయతీల నోటిసు బోర్డులతో పాటుగా మండల పరిషత్ కార్యాలయం నోటిసుబోర్డుపై ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు మనోహర్, సీనియర్ అసిస్టెంట్ మాణిక్‌రావు పాల్గొన్నారు

నసురుల్లాబాద్: నసురుల్లాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ పంచాయితీ రెండో విడత ఎన్నికల సందర్భంగా తుది ఫోటోతో కూడిన ఓటర్ల జాబితాను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సెక్రటరీలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపీడీవో సూర్యకాంత్ మాట్లాడుతూ ప్రదర్శించిన ఓటరు జాబితా మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలో అతికించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయాల్లో భక్తుల పూజలు

బాన్సువాడ టౌన్, సెప్టెంబరు 28: పట్టణంలోని హనుమాన్ ఆలయాల్లో శనివారం భక్తులు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఉదయం నుంచి సుప్రభాత సేవ, అభిషేకం, అర్చనలు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు తదితరులున్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి - సరిపోదా శనివారం

దర్శన్ - ఏఆర్ఎమ్

ప్రియా 35 - మత్తు వదలరా-2

బాన్సువాడ

మహేశ్వరి - దేవర

వెంకటేశ్వర - సత్యం సుందరం

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	150	180
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

